హైదరాబాద్ వార్త

ఎన్డీపీ లిక్కర్‌తో పరేషాన్

ఎయిర్‌పోర్టు, ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం రవాణా

ఆర్డర్ల ద్వారా పెండ్లిళ్లు, ప్రైవేట్ పార్టీల్లో వాడకం

ఏటా 20కోట్లకు పైగా ప్రభుత్వ ఆదాయానికి గండి

గత వారం రోజుల్లో 1330 మద్యం బాటిళ్ల పట్టివేత

హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త: అక్రమ మద్యం వల్ల ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఇటీవల నాన్‌డ్యూటీ పెయిడ్(ఎన్డీపీ) మద్యం భారీగా పట్టుబడుతున్న నేపథ్యంతో లో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం ఏర్పడినట్లు తెలుస్తుంది. ఎన్డీపీ మద్యం విక్రయాల వల్ల డ్యూటీ చెల్లించిన విదేశీ మద్యం విక్రయాలు గణనీయంగా పడిపోయింది. తద్వారా అదాయం అక్రమార్కులకు చేరుతోంది. ఏటా ప్రభుత్వఆదాయానికి 20కోట్ల వరకు నష్టం ఏర్పడుతున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. ఈవిదేశీ మద్యం ఎక్కువగా హైదరాబాద్ లోనే పట్టుబడుతుండటంతో ఎక్సైజ్, ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులకు ఇది సవాల్‌గా మారింది. ఒకవైపు ఎయిర్‌పోర్టులో పట్టుబడుడుతుంటే ..మరోవైపు ఇతర రాష్ట్రాల్లోని మద్యం నిత్యం ఇక్కడ ఏరులై పారుతుంది. గోవా లాంటి ప్రాంతం నుంచి పెద్దఎత్తున మద్యం రవాణా జరుగుతుంది. అయితే విమానాశ్రయంలో ఉన్న డ్యూటీ పెయిడ్ ఫ్రీ షాప్ (అవుట్‌లెట్) ద్వారా విదేశాలకు వెళ్ళివచ్చే ప్రయాణికులకు విదేశీ మద్యాన్ని ఒక్కొక్కరికీ రెండు బాటిళ్ల చొప్పున విక్రయిస్తారు. ఇక్కడ దొరికే విదేశీ మద్యానికి పన్ను ఉండదు కాబట్టి 60శాతం తక్కువకు మద్యం దొరుకుతుంది. కొద్దిరోజుల క్రితం విదేశీ మద్యం విక్రయాల్లో అక్రమాలు చోటుచేసుకున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎన్ఫోర్స్‌మెంట్ ఆకస్మిక దాడులు చేసింది. పలువురు సెంట్రల్ కస్టమ్స్ అధికారులపై, షాపు ఉద్యోగులపై నమోదు చేసింది. గతవారంలో సరూర్‌నగర్, కుత్బుల్లాపూర్, శంషాబాద్‌లలోదాడులు నిర్వహించిన ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు 1330 బాటిళ్ల విదేశీ మద్యాన్ని స్వాధీనం చేసుకొని నిందితులను అరెస్ట్ చేశారు.గత ఏడాది కూడా విదేశీ మద్యం భారీ మొత్తంలోనే పట్టుబడింది. కేవలం ఆరునెలల్లోనే 11కోట్ల విలువైన విదేశీ మద్యం బాటిళ్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఎక్సైజ్,పోలీస్ శాఖలు వేర్వేరుగా చేస్తున్న దాడుల్లో విదేశీ మద్యంతో పాటు మాదకద్రవ్యాలు కూడా పట్టుబడుతున్నాయి. అయితే పట్టుబడుతున్న మద్యం యాభైశాతం మాత్రమే ఉంటుందని,మిగతా యాభైశాతం అమ్మకాలు కొనసాగుతున్నాయని అధికారులు భావిస్తున్నారు.

గుట్టుగా విదేశీ మద్యం విక్రయం, ముగ్గురిని అరెస్టు

ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధంగా విదేశీ మద్యం విక్రయాలు చేస్తున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జీవన్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది అల్మాస్‌గుడాలోని ఏపీఆర్ఆర్ గార్డెన్స్‌లో విదేశీ అక్రమ మద్యం సరఫరా చేస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ పోలీసులు జరిపిన దాడిలో ముగ్గురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి 71మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో అల్మాస్‌గుడాకు చెందిన సమిరెడ్డి రవి కాంత్‌రెడ్డి, గుగులోతు వెంకన్న, ఆదిభట్లకు చెందిన శ్రీవీరగౌడ్ ఉన్నారు. వారి వద్ద నుంచి రెడ్‌లేబుల్, జానీవాకర్, రాయల్‌చాలెంజ్, బ్లెండర్స్‌ప్రైడ్, సిగ్నేచర్ మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. అయితే మద్యం సీసాలు విక్రయిస్తున్న వారిలో కాప్రాకు చెందిన నంగునూరు నాగరాజ్, సాయికిరణ్‌కుమార్ లు కూడా ఉన్నారని వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముగ్గురిని అరెస్టు చేసి మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

ఇతర రాష్ట్రాల మద్యం అమ్మడం నేరం : మంత్రి శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణలో ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అమ్మడం నేరమని ఎక్సైజ్‌శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఇటీవల వరుసగా ఎన్డీపి లిక్కర్ పట్టుబడుతుంటంతో ఎక్సైజ్ పోలీసులతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో గత వారం రోజుల నుంచి 1330 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గోవా,హర్యానా నుంచి లేబుల్స్‌లేని మద్యం బాటిళ్లను ఇక్కడికి అక్రమంగా తీసుకువిచ్చ విక్రయిస్తున్నారని తెలిపారు. అనుమతి లేకుండా ఇతర రాష్ట్రాల మద్యం అమ్మడం నేరమని స్పష్టం చేశారు. డిపోల నుంచి సరఫరా అయిన మాత్రమే సురక్షితమైందని ..లేబుల్స్ లేని మద్యం కల్తీది అయ్యే అవకాశం ఉందన్నారు. మద్యం మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నారు.

సమ్మెను విరమించిన నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్లు

దిగివచ్చిన అధికారులు చర్చలు సఫలం సమ్మె విరమణ

ఇఎస్ఐ డైరెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్ టెక్నిషియన్లు

సైఫాబాద్, మే 17 ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఇఎస్ఐ ఆసుపత్రులలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న నర్సింగ్, టెక్నిషియన్స్‌కు వేతనాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విధులను బహిష్కరించి సమ్మెకు దిగారు. ఈ మేరకు వందలాది మంది నర్సులు, టెక్నిషియన్లు ఇఎస్ఐ డైరెక్టరేట్ కార్యాలయం ఎదుట భారీగా ధర్నా నిర్వహించారు. తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.డి.యూసఫ్, ఎం.నర్సింహా మాట్లాడుతూ ఇఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు పెంపుదల విషయంలో అధికారులు తీవ్రనిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. గతంలో రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి ఇఎస్ఐ డైరెక్టరేట్ పరిధిలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి సమానంగా వేతనాలు ఉండేవని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అధీనంలో పనిచేస్తున్న నర్సింగ్ సిబ్బందికి నెలకు 32,363 రూపాయలు వేతనం ఉండగా, ఇఎస్ఐ ఆసుపత్రులలో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ నర్సింగ్ సిబ్బందికి 22,750 వేతనం చెల్లిస్తున్నారని, ఆదే విధంగా ల్యాబ్ టెక్నిషియన్లకు 27,300 ప్రభుత్వం చెల్లిస్తుండగా, ఇఎస్ఐ డైరెక్టరేట్‌ల కింద 22,750 రూపాయలు చెల్లిస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ వేతనాల వ్యత్యాసంపై అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, అందుకే సమ్మెకు దిగవలసి వచ్చిందన్నారు. అలాగే ఇతర డిమాండ్లను కూడా అమలు చేయాలని వారు కోరారు. అనంతరం వారు ఇఎస్ఐ జాయింట్ డైరెక్టర్ గౌతమ్, అసిస్టెంట్ డైరెక్టర్ బాలాజీలతో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. దీంతో సిబ్బంది వేతనాలు పెంచుతామని అధికారులు లిఖిత పూర్వకంగా హామీ ఇవ్వడంతో సమ్మె విరమించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు బోడ్డుపల్లి కిషన్, నర్సింగ్ సిబ్బంది నాగమణి, మేరీ, సుమలత, కళ్యాణి, మంగమ్మ, స్వాతి పాల్గొన్నారు.

పంపకానికి సిద్ధమైన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్‌లో ప్రారంభానికి సిద్ధమైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం

యూసుఫ్‌గూడ, మే 17, ప్రభాతవార్త : ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పేదల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కల నెరవేరనున్నది. రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్ బస్తీ వాసుల డబల్ బెడ్‌రూమ్ కల సహకారం కానుంది. ఈ నెల 18 గురువారం లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించనున్నారు. దాదాపు ఆరేళ్ల క్రితం ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్ బస్తీలో ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి ఏడాదిలో పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు. అప్పటి నుంచి బాధితులు అద్యనివాసాలలో ఉంటూ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం ఎదురుచూసూనే ఉన్నారు. తాజాగా ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించాలని నిర్ణయించటంతో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో అధికారుల ఆదేశాలతో బస్తీలో అర్హుల వివరాలను సిద్ధం చేశారు. ప్రస్తుత రెండు బ్లాకుల్లో భవనాల్లో నిర్మాణాలు పూర్తికాగా ఇందులో 210 నివాసాలు సిద్ధంగా ఉన్నాయి. రికార్డుల ప్రకారం 146 మందికి ఒకే సారి నివాసాలను కేటాయించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేతుల మీదుగా ప్రారంభంకానున్న డబుల్ బెడ్రూమ్ ఇళ్లు

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంత్రి, ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం కానున్నాయి. రహమత్‌నగర్, ఎస్పీ ఆర్ హిల్స్‌లోని కమలానగర్ బస్తీలో నూతనంగా నిర్మించిన రెండు పడకల గదుల డిగ్నిటీ, హౌసింగ్ కాలనీ పేరుతో ఈ నెల 18 గురువారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపినాథ్‌లు పాల్గొని లబ్ధిదారులకు లాటరీ ద్వారా ఇళ్లను కేటాయించి వారికి అందజేయనున్నారు.

తమకు ఇళ్లను కేటాయించాలి

కమలానగర్‌లో తమకు ఇళ్లు కేటాయించాలంటూ పత్రాలు చూపిస్తున్న బాధితులు

యూసుఫ్‌గూడ, మే 17, ప్రభాతవార్త : తామంతా బస్తీ ఏర్పడినప్పటి నుంచి గుడిసెలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నామని తమకు కాకుండా వేరేవాళ్లకు ఇళ్లు కేటాయిస్తున్నారని తమకు తగిన విధంగా న్యాయం చేయాలంటూ బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహమత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్ హిల్స్ కమలానగర్ బస్తీలో బుధవారం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల వద్ద తమకు న్యాయం చేయాలని ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బస్తీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ హైదర్ మాట్లాడుతూ 1997లో కమలానగర్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవటం జరిగిందని, కనదుర్గానగర్ పేరుతో 13 గుడిసెలు ఉండేవని తర్వాత 1988లో 164 మంది వరకు గుడిసెల్లో జీవిస్తూ వస్తున్నామని 1999 నుంచి 2004 వరకు అప్పటి మంత్రి కే.విజయరామారావు తమ బాధలు చూసి 108 మందికి ఇళ్ల పట్టాలను అందజేశారని మిగిలిన వారికి ఇచ్చేలోపు ఎన్నికలు జరిగాయి. తర్వాత తమకు రావాల్సిన ఇళ్లపట్టాలు పెండింగ్‌లో ఉన్నాయని అయితే బస్తీలో కొందరు రెండు గ్రూపులుగా విడిపోవటంతో అర్హులైన వారికి సరైన న్యాయం జరగటం లేదని పేర్కొన్నారు. తమకందరికి తగిన విధంగా న్యాయం చేయాలని దాదాపు 49 మంది వరకు కమలానగర్‌లో గుడిసెలను తొలగించి అందరికి ఇళ్లు కేటాయిస్తామని అధికారులు ప్రజా ప్రతినిధులు చెప్పి గుడిసెలు తొలగించారని ప్రస్తుతం తమకు ఎవరికీ లబ్ధిదారులుగా గుర్తించటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై హైదరాబాద్ కమిషనర్‌కు, రెవెన్యూ ఆర్డీఓకి, తాహశీల్దార్‌కు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రాలు అందజేసినప్పటికి తమను ఏమాత్రం గుర్తించటం లేదని తమ బాధలు ఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు తమను లబ్దిదారులుగా గుర్తించి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

బిసిలు రాజ్యాధికారం కోసం పోరుబాట పట్టాలి

యువజన సంఘాల కార్యకర్తలకు ఆర్.కృష్ణయ్య పిలుపు

వెంకట రమణయాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

హైదరాబాద్, మే 17,ప్రభాతవార్త: బిసిల తమ జనాభా ప్రకారం వాటా, రాజ్యాధికారం కోసం పోరు బాట పట్టాలని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సౌధాని వెంకట రమణయాదవ్‌కు నియామకపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలు పార్టీల జెండాలు మోసుకుంటూ ఏన్నాళ్లు బానిస బతుకుల బతుకుతారని ప్రశ్నించారు. ఈరాజకీయ పార్టీలు బిసిలను జెండాలు మోసే కార్యకర్తలుగా ,జిందాబాదులు కొట్టే కూలీలుగా చూస్తున్నారన్నారు. ప్రక్కరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి బిసిలను 60శాతం పదవులు ఇచ్చి గౌరవిస్తే మన ప్రభుత్వం బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి బిసిసంక్షేమశాఖలోని అన్ని విభాగాలకు అధికారులను నియమించి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో నాయకులు మల్లేష్, మోడి రాందేవ్, వై.శ్రీనివాస్, పంజా జశ్వంతి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే గొప్ప సాధనంగా నిలుస్తుంది: ఎంఎన్.శ్రీనివాసరావు

చిక్కడపల్లి, మే 17 ప్రభాతవార్త: శరీర దేహదారుఢ్యానికి కరాటే ఎంతో ఉపయోగపడుతందని బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎంఎన్.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని లలితానగర్ గణేష్ దేవాలయం ఆవరణలో గోల్డెన్ డ్రాగన్ కరాటే అకాడమిలో శిక్షణ పొందిన వారికి సర్టిఫికేట్లు, కరాటే బెల్ట్స్ ప్రధానోత్సవ కార్యక్రమం బుధవారం అకాడమి చైర్మన్, వ్యవస్థాపకులు విక్కిమాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 100 మందికి సర్టిఫికేట్లు, బెల్ట్స్ ప్రదానం చేశారు. కార్యక్రమంలో కోచ్ శివ, జుబేర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు. ఆత్మరక్షణకు కరాటే ఎంతో ఉపకరిస్తుందని అన్నారు.

యజ్ఞతుల్యం 'గో గీత' గానామృతం : డా. కె.వి.రమణాచారి

గో గీతా గానామృతం సీడిని ఆవిష్కరిస్తున్న రమణాచారి, మామిడిహరికృష్ణ, గోపాలకృష్ణ, ఎం.కె.రాము తదితర అతిథులు

రవీంద్రభారతి, మే 17 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ప్రముఖ సాంస్కృతిక సంస్థ రసమయి సంయుక్త ఆధ్వర్యంలో పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి సహకారంతో రూపొందించిన గో గీత గానామృత్యం యజుతుల్య కార్యక్రమమని రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో బ్రహ్మశ్రీ పశర్లపాటి శ్రీనివాస బంగారయ్యశర్మ సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి విశిష్ట అతిథులు రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, ప్రముఖ సంగీత దర్శకుడు సాలూరి వాసూరావు, రసమయి అధ్యక్షుడు డా. ఎం.కె.రాము, రూపశిల్పి డా. నిట్టల గోపాలకృష్ణ తదితరులతో కలిసి గో గీత గానామృతం సీడిని ఆవిష్కరించి ప్రసంగించారు. రమణాచారి గోమాత గొప్పదనాన్ని, ప్రాముఖ్యతను వివరిస్తూ తానూ 15ఏళ్లక్రితం తమ ఆనందనిలయం వృద్ధాశ్రమంలో గోశాలను నిర్వహిస్తున్నట్లు, ప్రతీఒక్క రూ గోమాత గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. డా. నిట్టల గోపాలకృష్ణ నిస్వార్థంగా గోమాత సేవలో నిమగ్నమైపోవడాన్ని ప్రశంసిస్తూ ఇదందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ముందుగా సభకు డా. ఎం.కె.రాము స్వాగతం పలికారు. సభకుముందు నంది అవార్డు పొందిన కామధేనువు డాక్యుమెంటరీ చిత్రప్రదర్శన ఆహూతులను విశేషం ఆకట్టుకుంది.

తెలంగాణ పథకాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయి

లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం

మూసాపేట, మే 17, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 137మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం ద్వారా నిరుపేద ఆడబిడ్డలకు లక్ష నూట పదహారు రూపాయలు అర్థిక సహాయాన్ని అందిస్తు ముఖ్యమంత్రి కెసిఆర్ వారికి పెద్దన్నగా నిలిచారని అన్నారు. దేశంలో మరెక్కడా ఈ పథకం లేదని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరు ప్రభుత్ వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పండాల సతీష్‌గౌడ్, పగుడాల శిరీషబాబురావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఎమ్మెల్యే ముఠాగోపాల్

విద్యార్థులను సత్కరిస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, మే 17 ప్రభాతవార్త: విద్యార్థులు చదువుతో పాటు ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చొరవ చూపాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. అడిక్‌మెట్ డివిజన్‌లో మదర్ హైస్కూల్‌లో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ పుష్పలత, కరస్పాండెంట్ ప్రకాశ్, రామ్‌నగర్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజెస్, అడిక్‌మెట్ డివిజన్ కార్యదర్శి సురేందర్, బిఆర్ఎస్ నేతలు శ్యామ్‌సుందర్, అస్లాం, నేతా శ్రీనివాస్, కొండపల్లి మాధవ్, రాజు, చారి, సునీల్, ఎం.వి.జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే సిఎం కెసిఆర్ ధ్యేయం

బడంగ్‌పేట మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్.. 38.మందికి కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేస్తున్న బండ్లగూడ జాగీర్ మేయర్ మహేందర్‌గౌడ్

నార్సింగి, మే 17 ప్రభాతవార్త : సబ్బండ వర్గాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పేర్కొన్నారు. బుధవారం గండిపేట మండల కార్యాలయంలో తహసీల్దార్ రాజశేఖర్, నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి, వైస్ చైర్మన్ వెంకటేష్ యాదవ్‌లతో కలిసి మేయర్ 38మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన తరువాత సమాజంలోని అట్టడుగు వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని తెలిపారు. రైతుబంధు, రైతు భీమా, ఆసరా పించన్లు, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్లు వంటి పతకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని వివరించారు. ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూసిన నాయకుడు కేసీఆర్ సీఎం కావడం వలన ప్రజలు, ప్రతిపక్షాలు అడుగకుండానే సమస్యలు పరిష్కరిస్తున్నారన్నారు. కేవలం తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దీనికి మనమంతా ఎంతో గర్వించాలన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ జనరంజక పాలనకు మనమంతా అండగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ నాయకత్వంలో గండిపేట మండలంలోని మూడు మున్సిపాలిటీలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు మహిపాల్‌రెడ్డి, నవీన్, ఉదయ్ కుమార్, కార్పోరేటర్లు చంద్రశేఖర్, సాగర్‌గౌడ్, అస్లాం, నాయకులు గోపాల్, ఖాజా, పాండు, రజాక్, కౌన్సిలర్లు సునీత గణేష్, విజేత ప్రశాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.80లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

డివిజన్‌లో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, బన్నాల

నాచారం, మే 17 ప్రభాతవార్త: చిలుకానగర్ డివిజన్‌లో రూ.80లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పోరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిలుకానగర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అందుకోసం అధిక మొత్తంలో నిధులను కేటాయించడం జరిగిందన్నారు. దళిత బంధులో అర్హులైన వారందరికి అందజేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిసీ అరుణకుమార్, డిఈ నిఖిల్ రెడ్డి, చందన, ఏఈ శ్రీనివాస్, జలమండలి అధికారి సత్యనారాయణ, ఇన్స్‌పెక్టర్ గోవిందారెడ్డి, పల్లే నర్సింగ్, కొండల్ రెడ్డి, జగన్, బింగి శ్రీనివాస్, బాణాల నారాయణ రెడ్డి, పండ్ల కిషన్, అశోక్‌చారి, రవీందర్ రెడ్డి, రామాంజనేయులు, యాదగిరి, పోచయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ శరన్‌సింగ్‌ను అరెస్టు చేయాలి

ప్రదర్శనలో ప్రసంగిస్తున్న డాక్టర్ దిడ్డి సుధాకర్

సైఫాబాద్, మే 17 ప్రభాతవార్త: ప్రముఖ మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్‌శరన్‌సింగ్‌ను తక్షణమే అరెస్టు చేసి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం జాతీయ అధ్యక్ష వర్గ సభ్యుడు డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ మౌనమే రేపిస్టులకు రక్షణ కల్పిస్తుందని, లైంగిక నేరస్తులకు ఆశ్రమం కల్పించి బిజెపి నిచమైన చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గత నెలరోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన ప్రదర్శనలు చేస్తున్న మహిళా రేజర్లకు సంఘీభావంగా బుధవారం ట్యాంక్‌బండ్ వద్దగల డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఎదుట సంఘం హైదరాబాద్ జిల్లా సమితి ప్రదర్శన నిర్వహించింది. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అమ్మాయిలు లైంగిక హింసకు వ్యతిరేకంగా చేస్తున్న నిరసనను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విస్మరిస్తున్నదని, నిందితుడు సింగ్‌కు మద్దతును పోడిగించడం రాజకీయ ప్రయోజనకరంగా ఉంటుందని ఆరోపించారు. బిజెపి పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని దేశ ప్రజలు గమనిస్తున్నారని ప్రజలు క్షమించరని ఆయన హెచ్చరించారు. సింగ్‌ను తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాలని, ఎంపి పదవిని రద్దు చేయాలని డ

జర్నలిస్టులకు వెంటనే ఇండ్ల స్థలాలు కేటాయించాలి

టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఇ. చంద్రశేఖర్

సికింద్రాబాద్, మే 17 ప్రభాతవార్త : జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని టిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యాదర్శి ఇ. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. హెచ్‌యూజే ఆధ్వర్యంలో బుధవారం బుధవారం సీతాఫల్‌మండి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. జరిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సందర్భాలలో జర్నలిస్టులకు హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని అన్నారు. ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టులు ఇండ్లకోసం, స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు రాజశేఖర్, హెచ్‌యూజే కార్యాదర్శి జగదీష్, ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పద్మరాజు, రేనయ్య, జీవన్‌రెడ్డి, తలారి శ్రీనివాస్, జర్నలిస్టులు బోయిన భాస్కర్, ప్రతాప్, బ్రహ్మానందం, యవ్వంత్ (నాని) సత్యం, పుల్లూరి మహేందర్, కిరణ్, జగదీష్, రమేష్, నరేష్ పాల్గొన్నారు.

రాఘవేంద్రనగర్‌లో కలుషిత నీటి సమస్యలేకుండా చర్యలు : కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, మే 17 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని రాఘవేంద్రనగర్‌లో కలుషిత నీటి సమస్యలేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు. బుధవారం సంభందిత అధికారులతో కలిసి కార్పొరేటర్ కాలనీలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పైపులైన్లు 8 అడుగుల లోతు ఉండటం, పురాత పైపులు కావడంతో కలుషిత నీరు సరఫరా అవుతుందనే స్థానికుల ఫిర్యాదుతోవారు ఘటనా స్థలానికి చేరుకున్నారు. సమస్యను పరిష్కరించేందుకు నూతన పైపులైన్లను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, సంగం యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, యాదగిరి, విఠల్ యాదవ్, కట్టబుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, రఫీక్, వర్క్ఇన్స్పెక్టర్ విజయ్‌కుమార్, రాకేష్ పాల్గొన్నారు.

భూగర్భ పనులకు శంఖుస్థాపన

బేగంపేట మే 17,ప్రభాత వార్త : కంటోన్మెంట్ నియోజ కవర్గంలోని వార్డు 2 ఇందిరమ్మ నగర్ శివాజీ గల్లీలో నూతన భూగర్భ డ్రైనేజీ పనులకు కంటో న్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు జె.రామకృష్ణ బుధ వారం శంఖుస్థాపన చేసారు. బీజేపీ బస్తీబాట కార్యక్రమం లో భాగంగా రామకృష్ణ శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ భారతీయ జనతాపార్టీ ఒక క్రమ శిక్షణ కల్గిన పార్టీ అని,గల్లీ మొదలు,ఢిల్లీ వరకు బలమైన క్యాడర్ ఉందని అన్నారు.ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి అమలు చేస్తుందన్నారు.కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ప్రజలకు అవసరమైన సమస్యల పరిష్కారానికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా కృష్ణనగర్ కట్టమైసమ్మ బస్తీలో పలు సమస్యలను బస్తీ వాసులు రామకృష్ణ దృష్టికి తీసుకు రాగా వాటిని అధికారుల దృష్టికి తీసికెళ్లి పరిష్కరించేలా చూస్తానని వారికి తెలియజేసారు. ఈ

శివాజీ గల్లీలో నూతన భూగర్భ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేస్తున్న కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యులు రామకృష్ణ

కార్యక్రమంలో బిజేపీ వార్డు నెంబరు 2అధ్యక్షులు మాదారపు అశోక్‌కుమార్,బీజేవైఎం నాయకులు జే.రవికుమార్,బీజేపీ సీనియర్ నాయకులు వై.మల్లేష్,చిలుకయ్య,అశోక్,ఓబీసీ మోర్చా అధ్యక్షులు జైయాదవ్,మహిళా మోర్చా అధ్యక్షురాలు మమత,ఎస్సీ మోర్చా అధ్యక్షులు బి.జగన్,లక్ష్మణ్,ప్రశాంత్,ప్రభు,శ్యాంసన్‌రాజు, స్థానిక బస్తీ వాసులు నరేష్,సదానంద్,గంగాధర్ మహిళలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

సైఫాబాద్, మే 17 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న వేలాది టీచర్ పోస్టులు భర్తీ చేయడానికి వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని తెలంగాణ నిరుద్యోగ జెఎసి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు బుధవారం జెఎసి ప్రతినిధి బృందం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని సమర్పించింది. ఈ సందర్భంగా జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ఇందుకోసం నోటిఫికేషన్‌ను విడుదల చేయాలని కోరారు. ఉద్యోగాల భర్తీ కోసం లక్షలాది మంది నిరుద్యోగులు ఎదురు చూస్తున్నారని, ఇటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, చదువులు కొనసాగడం లేదన్నారు. మంత్రిని కలిసిన వారిలో వెంకటేష్‌తోపాటు నిరుద్యోగ ఉపాధ్యాయులు ఊర్మిళ, అనురాధ, శిరీషా, రమాదేవి, స్వప్న, వెన్నల, శృతి, గీత తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న నీల వెంకటేష్

బాక్సింగ్ పోటీల్లో గోల్డ్‌మెడల్ సాధించిన చిన్నారిని అభినందిస్తున్న మంత్రి తలసాని

అడ్డగుట్ట, మే 17 ప్రభాతవార్త: బన్సీలాల్‌పేట్‌లో నివాసం ఉంటున్న సుచిత్ర కూతురు వర్షిత షేక్‌పేట్‌లో ఈ నెల 13,14 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో వర్షిత గోల్డ్ మెడల్ సాధించింది. బుధవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో వర్షితకు గోల్డ్ మెడల్, ప్రశంసపత్రాలను అందజేసి ఘనంగా సత్కరించారు. జాతీయ స్థాయి పోటీల్లో విజయం సాధించి తెలంగాణకు, నగరానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వర్షితను ఆశీర్వాదించారు.

కోర్టు ధిక్కారణకు పాల్పడ్డ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ప్రభుత్వానికి భూ బాధితుడి విజ్ఞప్తి

హైదరాబాద్, మే17, ప్రభాతవార్త: ఉన్నత న్యాయస్థానం ఇచ్చి ఆదేశాలను బేఖాతరు చేస్తూ కోర్టు ధిక్కరణకు పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని గచ్చిబౌలి జానా రెడ్డి హిల్స్‌కు చెందిన భూభాదితుడు కాజం హుస్సేన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను జారారెడ్డిహిల్స్‌లో 100గజాల స్థలంలో సుమారు గత ఇరవై ఏళ్ల నుంచి చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంభాన్ని పోషించుకుంటున్నాని తెలిపారు. సదరు స్థలంలో 2019 నుంచి కోర్టులో వివాదం కొనసాగుతుండగా ఈనెల 4న సదరు స్థలంలో ప్రభుత్వ అధికారులెవ్వరూ ప్రవేశించవద్దని కోర్టు ఆదేశాలు జారి చేసి కేసు జూన్ 12కువాయిదా వేసిందని తెలిపారు. న్యాయస్థానం తుది తీర్పు వచ్చే వరకు అధికారులు వేధించకుండా చూడాలని ముఖ్యమంత్రి కెసిఆర్ రాసిన లేఖలో విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. న్యాయస్థానం ఎలాం టి తీర్పుఇచ్చిన శిరసావహించేందుక సిద్దంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బాధితుడు హుస్సేన్

కార్యకర్తలతో కార్పొరేటర్ కార్యక్రమం

కార్యకర్తలతో మాట్లాడుతున్న మహాలక్ష్మీరామన్

హైదరాబాద్, మే 17 ప్రభాతవార్త: కార్యకర్తలకు చెంతకు కార్పొరేటర్ అనే కార్యక్రమంలో భాగంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ బుధవారం డివిజన్‌లోని బూత్ నెంబర్లు 24, 25లలో గల ఇందిరానగర్, మదినాలైన్, గోష్‌గల్లీలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలతోపాటు స్థానిక ప్రజలను కలుసుకుని యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఇటీవల డాక్టరేట్ సాధించిన నైనా జైస్వాల్ కుటుంబ సభ్యులను కూడా ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు రామన్‌గౌడ్, నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, సత్యనారాయణలాల్, మల్లేష్, భాను, ప్రకాష్, బిందియా, పద్మజా, వేణుగోపాల్‌యాదవ్, రాజుగౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో కృషి : ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అభివృద్ధి పనునుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు

హైదరాబాద్, మే 17 ప్రభాతవార్త: అంబర్‌పేట్ నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికతో కృషి చేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం గంగానగర్ ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసిన అత్యాధునిక సదుపాయాలతో కూడిన పనులను ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చే క్రమంలో విధ్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారని కొనియాడారు. అందులో బాగంగా మన బస్తీ..మన బడి ద్వార రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కోట్లతో స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ నిధులతో స్కూళ్లలో టాయిలెట్లు, మంచినీరు. విధ్యుత్ సరఫరా, బెంచీలు, టేబుల్స్ వంటి సౌకర్యాలను మెరుగుపర్చుతున్నామని చెప్పారు. దీంతో పాటు అదనపు భవనాలను ఏర్పాటు విధ్యార్థులు ఆడుకునేందుకు క్రీడాపరికరాలు ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఆర్.రోహిణి, డిప్యూటీ ఈఓఎం విజయలక్ష్మి, డిప్యూటీ ఐఓఎస్ ఎండి.ఖాజా నిజాముద్దీన్, సమగ్ర శిక్ష అభియాన్ కోఆర్డినేటర్ ఎస్, రజిత, హెచ్ఎం. కె.విజయలక్ష్మి, ఎస్ఎంసీ చైర్మన్ కె.స్వరూపా రాణితో పాటు పలువురు పాల్గొన్నారు.

పాదయాత్రలతో సమస్యల పరిష్కారం

న్యూరామారావునగర్‌లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్

యూసుఫ్‌గూడ, మే 17, ప్రభాతవార్త : ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎప్పటికప్పుడు పాదయాత్రలు చేస్తూ సమస్యలు గుర్తించటం జరుగుతుందని కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ అన్నారు. బుధవారం రామారావునగర్, గణేష్‌నగర్, న్యూరామరావునగర్, బస్తీల్లో వివిధశాఖ అధికారులతో కలసి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వీరారెడ్డి, బస్తీ అధ్యక్షులు నాగుల సత్యం, రామిరెడ్డి, ఆవుల సంజీవ, యోగిరాజు స్వామి, పార్వతమ్మ, వినాయకరావు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ పార్కింగ్ చేస్తే కేసులు పెడ్తాము

నార్సింగి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూధన్‌రెడ్డి

నార్సింగి, మే 17 ప్రభాతవార్త : నార్సింగిలోని రేడియల్ రోడ్డుపై అక్రమ పార్కింగ్ చేస్తే చట్ట పరిధిలో కేసులు పెడ్తామని, అవసరమైతే వాహనాలు సీజ్ చేస్తామని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నార్సింగిలోని ప్రధాన రహదారిపై ఉన్న షాపుల యజమానులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచిస్తూ నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ నార్సింగిలోని రోటరీ నుంచి వైఎస్సార్ విగ్రహం వరకు ఉన్న రేడియల్ రోడ్డుకు ఇరువైపులా షాపుల వారు అక్రమ పార్కింగ్ చేస్తున్నారని, దీంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాఫిక్ సమస్య తలెత్తుతుందన్నారు. షాపుల యజమానులే తమ వద్దకు వచ్చే వినియోగదారులకు పార్కింగ్ సౌకర్యం కల్పించాలని, ఇలా రోడ్డుపై పార్కింగ్ చేయిస్తే క్రిమినల్ కేసులు ఎదుర్కోవల్సి వస్తుందన్నారు. ఉదయం 8.గంటల నుంచి 11:30.గంటల వరకు సాయంత్రం 5:30.గంటల నుంచి రాత్రి 9.గంటల వరకు షాపుల యజమానులంతా పార్కింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు.

నార్సింగిలో అక్రమ పార్కింగ్‌ను తొలగించాలని షాపుల యజమానులకు నోటీసులు అందజేస్తున్న పోలీసులు

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, మే 17 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. రూ.12లక్షల వ్యయంలో ఎన్ఎఫ్‌సీనగర్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను బుధవారం కార్పొరేటర్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎలాంటి సమస్యలు లేకుండా ప్రణాళికతో ముందుకు వెళ్లుతున్నామని చెప్పారు. ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి సహకారంతో డివిజన్‌ను ఆదర్శడివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రవంతి, ఇర్క్ఇన్స్పెక్టర్ బిక్షపతి, నాయకులు తండా వాసుగౌడ్, పైళ్ల ప్రవీణ్, బుసాని రఘు, శ్రీకాంత్, శ్రీశైలం, ప్రవీణ్, మెండ రఘు, జితేందర్, రాజు, శ్రీనివాస్ గౌడ్ తధితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ విద్యా సంస్థలలో దోపిడి అరికట్టేందుకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేస్తున్న భాగ్యనగర్ జిల్లా బిజెవైఎం నాయకులు

చార్మినార్, మే 17 ప్రభాతవార్త : ప్రైవేట్ విద్యా సంస్థలలో జరుగుతున్న దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు బుధవారం భాగ్యనగర్ జిల్లా భారతీయ జనతా యువమోర్చ అధ్యక్షులు శివచంద్ర గిరి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యనగర్ జిల్లా భారతీయ జనతా యువమోర్చ అధ్యక్షులు శివచంద్ర గిరి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మరిందని తెలిపారు. ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడి అరికట్టాలని,ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు కల్పించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువమోర్చ నాయకులు జగహ్మోహన్, రాజేష్, భార్గవచారి, సచిన్, రేవంత్, యోగేశ్వర్‌రెడ్డి, ప్రశాంత్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకురావాలి

ముప్పిడి మధుకర్

బోయిన్‌పల్లి ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధికి 50 వేల రూపాయలు విరాళం అందజేస్తున్న బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్

కంటోన్మెంట్, మే 17 ప్రభాతవార్త: బోయిన్‌పల్లిలో ప్రసిద్ధి గాంచిన శ్రీ ముత్యాలమ్మ దేవాలయం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముప్పిడి మధుకర్ తెలిపారు. ఆలయ నిర్వాహకుల విజ్ఞప్తి మేరకు బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ ఆలయ అభివృద్ధికి మంగళవారం 50 వేల రూపాయల నగదును విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు ప్రవీణ్ యాదవ్,రాజు సింగ్,గోపి,శ్రీనివాస్, శేఖర్ ముదిరాజ్, భాస్కర్ పాల్గొన్నారు

ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : రామక్రిష్ణ

కంటోన్మెంట్,మే 17 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు విద్యాపరంగా అభివృద్ధి చెంది ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత చదువులు చదివి సమాజాభివృద్ధి కోసం పాటుపడాలని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జె.రామక్రిష్ణ తెలిపారు. పికెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో 9.7 మార్కులు సాధించిన పి.రక్షితను బుధవారం కంటోన్మెంట్ బోర్డు సభ్యుడు రామక్రిష్ణ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని ఫేరెన్స్ బిక్షపతి, శంకు తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో బిజెపిని పటిష్టం చేస్తా : చిన్న వీరయ్య

కంటోన్మెంట్,మే 17 ప్రభాతవార్త: మోండా డివిజన్ రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో నివాసం ఉంటున్న చిన్న వీరయ్యకు సికింద్రాబాద్ మహంకాలి జిల్లా బిజెపి ఎస్సీ మోర్చా కంటోన్మెంట్ ఎన్వీనర్‌గా నియమించినట్లు ఎస్సీ మోర్చా అధ్యక్షుడు ఎస్.రాజు నియామకపత్రాన్ని అందజేశారు.

యూత్ ఇంట్రాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో నూతన కార్యకర్తలు

మూసాపేట, మే 17, ప్రభాతవార్త : కూకట్‌పల్లి శేషాద్రినగర్ కమ్యూనిటీ హాల్‌లో బుధవారం చైతన్యయాదవ్, సంతోష్, మహేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన యూత్ ఇంట్రాక్షన్ కార్యక్రమంలో కూకట్‌ఫల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనాటి యువతే రేపటి భవిష్యత్తు అని, రాజకీయాలు కూడా యువతపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని అన్నారు. నేడు రాజకీయ నాయకులు తీసుకునే నిర్ణయాలే వారి భవిష్యత్తుకి మార్గదర్శకాలు కూడా అవుతాయని అనడంలో సందేహంలేదన్నారు. ఇందుకు నిదర్శనమే మంత్రి కెటిఆర్ ఎన్నో వేల పరిశ్రమలను నేడు ముందు చూపుతో హైదరాబాద్ మహానగరానికి తీసుకువచ్చి భవిష్యత్తులో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించే విధంగా చర్యలు తీసుకోవడం గొప్ప పరిణామమని అన్నారు. ఈ సందర్భంగా 130మంది యువకులు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

గాంధీనగర్ డివిజన్‌లో డిసిల్టింగ్ పనుల వేగవంతం

కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, మే 17 ప్రభాతవార్త: అశోక్‌నగర్ స్ట్రీట్ నెంబర్ 1,2,3, అశోక్‌నగర్ నాలాకు ఆనుకుని ఉన్న అన్ని ప్రాంతాలలో డిసిల్టింగ్ పనులను వేగవంతం చేయబోతున్నట్లు గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ అన్నారు. బుధవారం డివిజన్‌లోని అశోక్‌నగర్‌లో జరుగుతున్న డిసిల్టింగ్ పనులను డిప్యూటీ ఇంజనీర్ గీత, అసిస్టెంట్ ఇంజనీర్ అబ్జుల్ సలాం, నగర బిజెపి నేత ఎ.వినయ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC

నిట్ నెం.12/EE.14/GHMC/2023-24, తేది: 15.05.2023, పని పేరు: డివిజన్-14, KZ, GHMC క్రింద వివిధ సివిల్ ఇంజనీరింగ్ పనులు, అంచనా మొత్తం/ECV (రూ.లక్షలలో) 77.75, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: 16.05.2023 మ.3.00 గం., 23.05.2023 మ.3.00 గం. అధికారి పేరు, చిరునామా: EE-14, GHMC, రవ అంతస్తు, అబిడ్స్ పార్కింగ్ కాంప్లెక్స్, అబిడ్స్, హైదరాబాద్ 9989930428. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-14, GHMC
DIPR.No.1850-PP/CL/Advt/1/2023-24, తేది: 17.05.2023

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD : (SOUTH): AT: ERRAGADDA, HYDERABAD.
A.B.R.C.F.NO: 379 OF 2022
BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED., MEHDIPATNAM BRANCH, Rep by it's Senior Manager cum GPA Holder. .....**DISPUTANT**
1. Mr. Ramakrishnappa Chandra Shekar, S/o.Ramakrishnappa, Aged about 51 Years, R/o. H.No: 1-9-3/1/1, Near Anuradha Nursing Home, Azampura, Medak, PIN: 502110, Occ: Doctor, Anurad ha Nursing Home, Medak,Telangana State, PIN:502110
2. Mr. Reddy Setty Sri Hari, S/o. R. Eshwaraiah, Aged about 60 Years, R/o. H.No: 1-04-43/1, Fathe Nagar, Medak, Telangana State, PIN: 502110, Occ: Doctor, Sri Balaji Skin and ENT Hospital.
3. Mr. Yacharam Sridhar, S/o. Yacharam Linga Bachaiah, Aged about 41 Years, R/o. H.No:1-8-19, Vasavi Nagar, Medak, Telangana State, PIN: 502110, Occ: Business, Sri Sai Balaji Traders,Near Children Park, Medak,Telangana State, PIN: 502110
4. Mr. P.Rahul Kumar, S/o. P. Janardhan Rao, Aged about 36 Years, R/o. H.No: 3-9-33/A, Kan chari Bazar, Suryapet, Telangana State, PIN: 508213, Occ: Senior Consultant, (Software Employee) HCL Technologies Ltd. Gachibowli, Hyderabad. .....**Opponent.**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.3,83,686-00** (Three lakh eighty-three thousand six hundred and eighty-six only). and the same is posted to Date: **15-06-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Hyderabad (South) at 8-3-166/5/2, 2nd Floor, Nayeem Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 03-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. RAVIKANTH
Advoate
SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED
Mehdipatnam Branch, Hyderabad.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, HYDERABAD : (SOUTH): AT: ERRAGADDA, HYDERABAD.
A.B.R.C.F.NO: 448 OF 2022
BETWEEN:
M/s. SHRIRAM CHITS (INDIA) PRIVATE LIMITED., MEHDIPATNAM BRANCH, Rep by it's Senior Manager cum GPA Holder. .....**DISPUTANT**
1. Mr. Syed Kaleem Uddin Qadri, S/o. Syed Qutub Uddin Quadri,Aged about 43 Years, R/o. 18-8-251/47, Habeeb Nagar,Riyasath Nagar, Rakshapuram, Saidabad, Hyderabad, PIN: 500059, Telangana State, Occ: Business, Sk.Designer.
2. Mrs. K. Himabindhu, W/o. K. Rajendra Prasad, Agaed about 41 Years, R/o. H.No: 12-1-1/a/36, Indira Nagar, Lallapet, Secunderabad, PIN: 500017, Occ: Business, M/s.Sri Venkatesh wara Kirana and General Stores & Floor Mill, No: 8-1-7, Rampally Village, Keesara Mandal, Ranga Reddy District, PIN:501301, Telangana State.
3. Mr. K.Anand Kumar, S/o. KP. Narasimha, Aged about 52 Years, R/o. H.No:3-13-110/1, Srinivasapuram, Ramanthapuram, Telangana State, PIN: 500013, Occ: Lab Attendent, O/o. Muf fakham Jah College of Engineering & Technology, (Sultan-Ul-Uloom Education Society) Hyderabad.
4. Mr. J. Pavan, S/o. late J. Kumar, Aged about 25 Years, R/o. H.No:1-4-35/Gf-16, Ramnagar, Bolakpur, Hyderabad, PIN: 500003, Occ: GPE(SEW), EMP No: 4943, O/o. Hyderabad Metro politan Water Supply & Sewerage Board,O&M Dive-V, Narayanaguda, Hyderabad, Telan gana State. .....**Opponent.**
Please take notice that the above dispute is filed against you for recovery of **Rs.11,19,500-00** (Eleven lakh nineteen thousand five hundredonly). and the same is posted to Date: **15-06-2023** for your appearance before the office of Deputy Registrar of Chits/ Arbitrator, Hyderabad (South) at 8-3-166/5/2, 2nd Floor, Nayeem Estate, Adj to Bata Show Room, Erragadda, Hyderabad, at 03-00 P.M. if you fail to attend the office of DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR on that day the case will be disposed on its merits as exparte.
(By ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
S. RAVIKANTH
**

రాత్రి సమయం విధులలో అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

రాత్రి సమయం విధులలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం జిల్లా ఎస్పీ కోటిరెడ్డి జిల్లా పోలీస్ అధికారులందరితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ క్రైమ్ రివ్యూ, కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్, ఫంక్షనల్ వర్టికల్, సిడి ఫైల్స్ ,రోడ్డు ప్రమాదాలు, తదితర అంశాలపై వెర్టికల్స్ గురించి సమీక్షా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా జిల్లాలో నమోదు అయిన కేసులు మరియు పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ....రాత్రి సమయంలో విధులలో ఉండే పోలీస్ అధికారులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని, రాత్రి సమయంలో పోలీస్ అధికారులు అకస్మాత్తుగా వెహికిల్ చెకింగ్ లు ,పెట్రోలింగ్‌లు నిర్వహించి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయాలని పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను డిఎస్పీ, ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు దృష్టి సారించి వాటిని వెంటనే పూర్తి అయ్యే విధంగా సహకరించాలని యాక్సిడెంట్‌లపైనా ప్రత్యేకమైన దృష్టి పెట్టి రోడ్డు యాక్సిడెంట్‌ల నుండి ప్రజల ప్రాణాలు మరియు అంగవైకల్యం కాకుండా కాపాడాలి. ప్రతి పోలీస్ స్టేషన్‌లలో కళాజాత బృందం అధికారులతో ప్రజలలో అవగాహన కల్పించాలని, అక్రమ ఇసుక, గుట్కా మరియు పిడిఎస్ రైస్‌ను అరికట్టాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిగి డిఎస్పీ కరుణా సాగర్ రెడ్డి, వికారాబాద్ డిఎస్పీ సత్యనారాయణ ,తాండూరు డిఎస్పీ శేఖర్, జిల్లా ఇన్స్పెక్టర్ అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అధికారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదం

-డిప్యూటి తహసిల్దార్ మహేష్

తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం

పెద్దేముల్, మే 17, ప్రభాతవార్త: ప్రజల దాహర్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో దోహదం చేస్తాయని డిప్యూటి తహసిల్దార్ మహేష్ అన్నారు. జిల్లా కలెక్టర్ నారాయన్‌రెడ్డి ఆదేశాల మేరకు బుదవారం పెద్దేముల్ మండలం కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీటి మహేష్ మాట్లాడుతూ ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నిత్యం తహసిల్దార్ కార్యాలయానికి వచ్చె ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాగునీటిని వృథా చేయకుండా చలివేంద్రాన్ని సద్వినీయోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజురెడ్డి, నాగులపల్లి రాంరెడ్డి, విఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

చౌడపూర్ మే17, ప్రభాతవార్త :

రైతన్నల కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న వరి కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన ధాన్యానిన అమ్మాలని జడ్పిటిసి రాందాస్ అన్నారు. దళారీలతో మోసపోకుండా, ప్రభుత్వమే ధాన్యాన్ని కొంటూ, గిట్టుబాటు ధర కల్పిస్తుందని రైతులు ఈ సేవలను వినియోగించుకోవాలని రాందాస్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, స్థానిక సర్పంచ్ రంగారెడ్డి, వీరాపూర్ సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, పాల నర్సింలు, కృష్ణయ్య, శివ కుమార్, యాదయ్య, రమేష్, సొసైటీ సీఈఓ బుక్కారెడ్డి, సిబ్బంది, హాలీమ్, మురళీ, మల్లికార్జున్ ,అజయ్, రైతులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యే మహేష్ రెడ్డి విరాళం

విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

చౌడపూర్ మే17, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మొగుళ్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేయబోతున్న అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి 50వేల రూపాయలు విరాళం అందించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు పరిగి అశోక్, మొగుళ్లపల్లి రైతు సమన్వయ కమిటీ చైర్మన్ మొగులయ్య, గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు బాలకిష్టయ్య, వెంకటయ్య, రమేష్, రాజు, ప్రధాన కార్యదర్శి కోస్గి కుమార్, సంయుక్త కార్యదర్శి మహేష్, రవి, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

కీసర, మే17, ప్రభాతవార్తః

గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. బుదవారం చీర్యాల గ్రామంలోని కీసర వైపు గల ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి ఈడెన్ గార్డెన్ వరకు సిడిపి, గ్రామ పంచాయతీ నిధులు 6 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాలలో అభివృద్ధి పనులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నైనా నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ తుంగ ధర్మేందర్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చీర్యాలలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి

బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రంధాలయాల అభివృద్ధి

కీసర, మే17, ప్రభాతవార్తః

బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే గ్రంధాలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కీసరలోని భవానీ రామలింగేశ్వరస్వామి కాలనీలో గ్రంధాలయ నిధులు నుండి 1 కోటి రూపాయలతో గ్రంధాలయ భవనం నిర్మాణం పనులకు బుదవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని మండలాలలో నూతన గ్రంధాలయ భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు. గ్రంధాలయాలలో పేద విద్యార్థులు చదువుకుని దేశానికి సేవ చేయాలన్నారు. గత ప్రభుత్వాలు గ్రంధాలయాల గురించి పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే గ్రంధాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. గ్రంధాలయాలు దేవాలయాలతోటి సమానమని గ్రామాలలో ఒక్క గ్రంధాలయం నిర్మించుకుంటే దేవాలయాన్ని నిర్మించుకున్నట్లే అన్నారు. సీఎం కేసీఆర్ ఆదేశాలతో జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన గ్రంధాలయాలను నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దయాకర్‌రెడ్డి, జడ్పి వైస్ చైర్మన్

కీసరలో నూతన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేసిన మంత్రి మల్లారెడ్డి

బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ నాయకపు మాధురి, ఎంపిటిసి తటాకం నారాయణశర్మ, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి, ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలు పంపిణీ

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో సబ్సిడీపై జనుము, జీలుగ విత్తనాలను రైతులకు అందజేస్తున్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, పాల్గొన్న మండల వ్యవసాయ అధికారి రమేశ్, తదితరులు

-రైతులు సద్వినియోగం చేసుకోవాలి
-డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి
-శామీర్‌పేట సొసైటీలో, మూడుచింతలపల్లి రైతువేదికలో అందుబాటులో ఉన్న వైనం

శామీర్‌పేట, మే 17, ప్రభాతవార్త

పచ్చిరొట్ట ఎరువులైన విత్తనాలు జనుము, జీలుగ 65శాతం సబ్సిడీపై రైతులకు అందించటానికి శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో, మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేధికలో సిద్దంగ ఉన్నట్లు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై వాటిని అందిస్తున్నందున రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం శామీర్‌పేట సొసైటీలో జనుము, జీలుగ విత్తనాలను సబ్సిడీపై రైతులకు ఆయన పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ సొసైటీ చైర్మన్ ఆర్.మదుకర్‌రెడ్డి మాట్లాడుతూ పొలాల్లో భూసారం పెంచుకోవటానికి, అధిక దిగుబడి సాధించటానికి పచ్చి రొట్ట ఎరువులను వేయాలని రైతులకు సూచించారు. శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేశ్, మూడుచింతలపల్లి మండల వ్యవసాయ అధికారిణి కృష్ణవేణిలు మాట్లాడుతూ ఈ పచ్చి రొట్ట విత్తనాలు 65శాతం సబ్సిడీపై జనుము (40కిలోలు), బస్తా పూర్తి ధర 3,500రూపాయలు అని, సబ్సిడీ 2,275 రూపాయలు అని, రైతు ధర చెల్లించాల్సింది 1,225 రూపాయలు అని వివరించారు. జీలుగ (30కిలోలు బస్తా), పూర్తి ధర 2,408రూపాయలు, సబ్సిడీ 1,565 రూపాయలు ఉండగ, ఇక రైతు చెల్లించాల్సిన ధర 843రూపాయలు అని వారు తెలిపారు. శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘంలో, మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతువేధికలో రైతులకు అందుబాటులో ఉన్నట్లు రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయా మండలాల వ్యవసాయ అధికారులు సిహెచ్ రమేశ్, కృష్ణవేణిలు పేర్కొన్నారు. రైతులు పట్టాదారు పాసుబుక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్ పేపర్లతో వచ్చి వాటిని పొందాలని వారు సూచించారు. శామీర్‌పేట సొసైటీలో జరిగిన కార్యక్రమంలో ఎఒ రమేశ్, సొసైటీ సిఇఓ వి.నర్సింలు, రైతు నాయకులు అనిల్‌రెడ్డితో పాటు పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణ, శరీర దారుఢ్యం కోసం కరాటే నేర్పించాలి : సంతోష్

శంషాబాద్ మే17, ప్రభాతవార్త :

శారీరక దారుఢ్యం కోసం ఆత్మరక్షణ కోసం చిన్నారి బాలబాలికలకు కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్‌లో తప్పనిసరిగా శిక్షణ ఇవ్వాలని నారాయణ కాలేజ్ కరస్పాండెంట్ సంతోష్ సూచించారు. శంషాబాద్‌కు చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల హర్యానా రాష్ట్రంలో జరిగిన పోటీలలో పాల్గొని మెడల్స్ సాధించిన సందర్భంగా శంషాబాద్ ఆర్.బి నగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను అభినందించారు. చిన్నారి విద్యార్థులకు ఆర్.బి నగర్‌లో శిక్షణ ఇస్తున్న మాస్టర్ భగవాన్ దాస్‌ను కూడా అభినందించారు. రాంగ్ ఎల్‌డు ఫోర్ ఆర్‌టి ఫెడరేషన్ ఛాంపియన్‌షీప్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులు హెత్వి శ్రీ, హర్షిత్ జుబేర్‌లు గోల్డ్ మెడల్ సాధించగా మురళీధర్ ,హర్షవర్ధన్ లిఖిత్ విష్ణువర్ధన్ సిల్వర్ మెడల్స్ సాధించారు. గౌస్ మోహిత్ విశాల్ అవినాష్ బ్రౌన్ మెడల్ సొంతం చేసుకున్నారు. హర్యానాలో సత్తాచాటిన ఈ విద్యార్థులను నారాయణ కాలేజ్ కరస్పాండెంట్ సంతోష్‌తో పాటు ఆర్‌బి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎల్గని నరేందర్ గౌడ్,

బుచ్చిరెడ్డి, పాండురంగారెడ్డి, తదితరులు అభినందిం చారు. బస్తీవాసులు తమ పిల్లలను కరాటే క్లాసులకు పంపించి వారిలో మానసిక ధైర్యాన్ని నింపాలని సూచించారు.

మోత్కుపల్లి గ్రామంలో ముగిసిన కంటి వెలుగు

మోత్కుపల్లి గ్రామంలో కారబార్ అశోక్‌కు కంటి వెలుగు కార్యక్రమంలో కంటి పరీక్ష చేస్తున్న డాక్టర్లు

కోట్‌పల్లి, మే 17, ప్రభాతవార్త :

కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో గత వారం రోజుల కిందట కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 8 నుంచి 17 వరకు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచు పి. పాండురంగా రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. కంటి వెలుగు పథకం భారతదేశంలో ఎక్కడా లేదన్నారు. బిజెపి పరిపాలించే రాష్ట్రాలలో ఎక్కడ లేని పథకాలు మన తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయన్నారు. కంటి చూపు సమస్యను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమానికి వచ్చి కంటి పరీక్ష చెయించుకున్నారన్నారు, కంటి చూపు తక్కువ ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి కళ్ళజోడును అందించడమే కాకుండా అవసరమయ్యే వారికి శాస్త్ర చికిత్సలు కోరకు సంబంధిత ఆసుపత్రులకు రెఫర్ చేయడం జరిగిందన్నారు, ఈ సువర్ణ అవకాశాన్ని గ్రామ ప్రజలందరు సద్వినియోగం చేసుకున్నారని వారు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచు సురేష్, డాక్టర్లు పూజ, రవిందర్‌రెడ్డి, ఏఎన్‌యం నర్స మ్మ, సిబ్బంది రహిమాన్, భరత్, ఆశావర్కుర్లు రత్నమ్మ, వినోధ, కార్‌బార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూరితోనే ముందుకు సాగాలే

కీసర, మే17, ప్రభాతవార్తః

ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితోనే ముందుకు సాగాలని మండల ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుదవారం కీసర మండలంలోని కీసరగుట్ట గురుకుల పాఠశాల ఆవరణలో గత మూడు రోజులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆద్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలలో గెలిచిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంతో పాటు వారి నైపుణ్యాన్ని వెలికితీయాలనే ఉద్దేశంతో సీఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజుల పాటు అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలిబాల్ తదితర అంశాల్లో పోటీలు నిర్వహించామన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తారన్నారు. అక్కడ ప్రతిభ చూపితే రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పిస్తారని వెల్లడించారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభ ప్రదర్శించేందుకు సీఎం కప్ చక్కటి వేదిక అవుతుందని అన్నారు. క్రీడా కారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడల్లో గెలిచిన వారికి బహుమతులను అందజేస్తున్న ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ

నిమ్స్‌లో పారదర్శకంగా పదోన్నతులు : సత్యాగౌడ్

డైరెక్టర్ బీరప్పను సన్మానిస్తున్న సత్యాగౌడ్, రాజ్‌కుమార్ తదితరులు

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:

నిమ్స్‌లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను డైరక్టర్ బీరప్ప బాధ్యతలు స్వీరించిన తర్వాత మొదటి దఫాగా చాలా పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని నిమ్స్ నాన్‌ఫ్యాకల్టీ యూనియన్ అధ్యక్షులు ఎ.సత్యాగౌడ్ అన్నారు. ఈమేరకు బుధవారం పలువురు ఉద్యోగ సంఘాల నాయకులతో కలిసి డైరెక్టర్ బీరప్పను కలిసి ధన్యవాదాలు తెలిపి సన్మానించారు. ఈసందర్భంగా సత్యాగౌడ్ మాట్లాడుతూ నిమ్స్‌లో చాలా రోజులుగా పెండిగ్‌లో ఉన్న పదోన్నతులను ఎలంటి అవకతవకలకు తావీవకుండా, పదోన్నతులకు అవలంభించాల్సిన అన్ని నిబంధనలు పాటించి అందరికీ న్యాయం చేశారన్నారు. ఇంకా దశల వారిగా అర్హులైన వారందరికీ ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగులసంఘం అధ్యక్షులు పొట్టబర్తిని రాజ్‌కుమార్, నిమ్స్ అధ్యక్ష కార్యదర్శులు రాజ్‌కుమార్, శ్రీనివాస్‌రావు, అంజలి, సుజాత, కృపారాణి, వేణుగోపాల్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

చిన్నవయస్సులో సామాజిక ఆలోచన రావడం అభినందనీయం

-సినీ నటి మంచు లక్ష్మీ

ఐక్యం పేరుతో రూపొందించిన వీడియోను ఆవిష్కరిస్తున్న మంచులక్ష్మీ, సిద్దుజొన్నలగడ్డ ,తదితరులు

హైదరాబాద్, మే 17, ప్రభాతవార్త:

ప్రాచీన ఆలయాల ప్రాశస్త్యాన్ని తెలియజేసేందుకే అయిగిరి నందిని పాటమీద కూచిపూడి ప్రదర్శనతో వీడియో చేశామని మాజీ మంత్రి దేవేందర్‌గౌడ్ మనుమరాలు మయూక తెలిపారు. కూచిపూడి నృత్యంతో ఆమె నర్తించిన "ఐక్యం"వీడియోను ప్రముఖ సీనినటి మంచులక్ష్మీ , సినీహీరో సిద్దు జొన్నలగడ్డ, హీరోయిన్ సీరత్ కపూర్ ,నిర్మాత స్వప్న దత్‌లతో కలిసి బుధవారం ప్రసాద్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మయూక మాట్లాడుతూ తాను చిన్నప్పటి నుంచి క్లాసికల్ డ్యాన్సులో శిక్షణ తీసుకున్నానని ఎంతో ఇష్టంగా ఈవీడియో చేశామని తెలిపారు. తెలంగాణలో ఎన్నో ప్రాచీన ఆలయాలు ఉన్నాయని వాటన్నింటిని భరతనాట్యం, కూచిపూడి వంటి కళలతో అందరికీ పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈతరహా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. నటి మంచు లక్ష్మీ మాట్లాడుతూ చిన్నవయస్సులోనే సామాజిక బాధ్యత ప్రాచీన ఆలయా లను వెలుగులోకి తీసుకురావాలనే ఆలోచన రావడం ఎంతో గొప్ప విషయ మని అన్నారు. ఈకార్యక్రమంలో విజయేందర్‌గౌడ్, శ్వేత ,వీరేందర్, వినయేందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

కోట్‌పల్లి, మే 17, ప్రభాతవార్త;

నేడు వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ కోట్‌పల్లి మండల పరిధిలోని పలు అభివృద్ధి పనులపై శంకుస్థాపన చేయనున్నట్లు కోట్‌పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్ తెలిపారు. ఇందులో ఉదయం 7,గంటలకు బీరోల్, 8, గంటలకు నాగసాన్‌పల్లి, 8;30 కి,నాగసాన్‌పల్లి తాండ, 9,గంటలకు మోత్కుపల్లి 10,గంటలకు బార్వాద్‌తాండ, 10;30, గంటలకు బార్వాద్ మద్గుల్‌తాండ, 11,గంటలకు బార్వాద్, 12,గంటలకు ఎన్కెపల్లి, గ్రామాలల్లో పర్యాటిస్తారన్నారు, ఈకార్యక్రమానికి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరు సకాలంలో హజరు కావలని వారు పేర్కొన్నారు,

పేదలను ఆదుకోవడమే బిజెపి లక్ష్యం

-కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్

కుల్కచర్ల మే 17, ప్రభాతవార్త :

నిరుపేదలను ఆదుకునేది కేవలం బిజేపి ప్రభుత్వమేనని కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మారుతి కిరణ్ భూనేటి అన్నారు. బుదవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో మండల పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ఆద్వర్యంలో అనారోగ్యంతో భాదపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల్కచర్ల మండల పరిదిలోని రాంపూర్ గ్రామంలో హర్ట్ ఎటాక్‌తో బాదపడుతున్న చాపల అలవేలు ముదిరాజ్ కుటుంబానికి ఆయన అందుబాటులో లేకపోయినా తన అనుచరుల ద్వార 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తూ అతని కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. సహాయం అనేది పబ్లిసిటికి దూరంగా ఉండాలని చాలా మంది తమ తమ స్వప్రయోజనాల కోసం ఆరాటపడుతున్నారని నిజమైన నిరుపేదలకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బిజేపి అదికారంలోకి వస్తుందని రైతులకు, పేదలకు మంచిరోజులు వస్తాయని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వివిద శుభకార్యాలలో ఆయన పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో బిజెవైఎం మండల అధ్యక్షుడు గడుసు మహిపాల్, బిజేపి సీనియర్ నాయకులు రాంపూర్ రామకృష్ణ, బూత్ అధ్యక్షులు పురుషోత్తం, శ్రీశైలం, ఇప్పపల్లి వెంకటయ్య, మెరుగు రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలంలో జరిగిన సిఎం కప్‌లో కబడీలో ప్రథమస్థానం పొందిన బాలికల జట్టుకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

పెద్దేముల్‌లో విజేతలకు కప్, ప్రశంసాపత్రాలు అందజేస్తున్న ఎంపిపి

దౌల్తాబాద్‌లో క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

యువత చదువుతో పాటు ఆటల్లో రాణించాలి

పూడూరు మండలంలో

పూడూరు. మే 17, ప్రభాతవార్త : యువత చదువుతోపాటు ఆటల పట్ల ఆసక్తి చూపితే భవిష్యత్తులో మంచి గుర్తింపు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. పూడూరు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా నిర్వహించిన సిఎం క్రీడా కప్‌లో విజేతలుగా నిలిచిన మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన క్రీడాకారులకు బుధవారం మెమెంటోలతో పాటు ప్రశంసా పత్రాలను ఎంపిపి మల్లేశంతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండే యువత మట్టిలో మాణిక్యాల్లా ఆటల్లో రాణించి దేశానికి ప్రాతినిద్యం వహించిన క్రీడాకారులు ఎందరో ఉన్నారని గుర్తుచేశారు. ఆటల పోటీలలో ఓటమీ, గెలుపు సహజమని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మేఘమాల, పూడూరు ఉప సర్పంచ్ రాజేందర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి, పరిగి వ్యవసాయ మార్కెట్‌కమిటీ మాజీ చైర్మన్ ఎండి అజారుద్ధీన్, మాజీ సర్పంచ్ లక్ష్మయ్య, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, కంకల్, పెద్ద ఉమ్మెంతాల్, పూడూరు, సోమన్‌గుర్తి, చీలాపూర్ తదితర గ్రామాలకు చెందిన గెలుపొందిన జట్లు, పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్ మండలంలో

పెద్దేముల్, మే 17, ప్రభాతవార్త: క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని యంపిపి టి, అనురాధరమేష్ అన్నారు. బుదవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన సిఎం కప్ క్రీడా పోటీల విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యాక్రమానికి యంపిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టి. అనురాధరమేష్ మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. గెలిచిన విజేతలకు ప్రశంసా పత్రాలు, కప్ అందజేసారు. యంపిడిఓ లక్ష్మప్ప మాట్లాడుతూ ఖో ఖోలో విన్నర్‌గా పెద్దేముల్, రన్నర్‌గా పెద్దేముల్, కబడ్డిలో విన్నర్‌గా కందనెల్లి, రన్నర్‌గా పెద్దేముల్, వాలిబాల్‌లో విన్నర్‌గా మంబాపూర్ 1, రన్నర్‌గా మంబాపూర్ 2, బాలుర 100,400 మీటర్ల అథ్లెటిక్స్‌లో ప్రథమగా లక్షప్ప (బుద్దారం), ద్వ

అభివృద్ధి, ప్రజా సంక్షేమమే మా ఎజెండా: మంత్రి సబితారెడ్డి



శంకుస్థాపన సందర్భంగా ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి సబిత

సరూర్‌నగర్, మే 17 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రాంతాల అభివృద్ధి, ఇక్కడి ప్రజల సంక్షేమమే మా ఎజెండా అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ళ సబితాఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కర్మల్‌గూడ 10వ డివిజన్ పరిధిలో రూ.40 లక్షలతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ బొడ్రమోని రోహిణిరమేష్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కర్మల్‌గూడ ఇందిరానగర్‌లో కాలనీలో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు అదే విధంగా వాది-ఎ-సనా కాలనీలో రూ.10 లక్షలతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం స్థానిక దేవాలయంలో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందివ్వడమే లక్ష్యంగా పని చేస్తున్నామని వెల్లడించారు. అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నియోజకవర్గాన్ని ముందుకు తీసుకుపోతున్నామని ఆమె తెలిపారు. సిఎం కెసిఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని మరింత తీర్చిదిద్దుతామని సబితారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, భాగ్యనగర్ సొసైటీ ఛైర్మన్ మర్రి నర్సింహారెడ్డి, కార్పొరేషన్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్జగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సుక్క శివకుమార్, మాజీ ఎంపిటిసి పెద్దబావి ఆనంద్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, బొడ్రమోని రమేష్ ముదిరాజ్, సిల్వేరి సాంబశివల, స్థానికులు పాల్గొన్నారు.

రంగారెడ్డి డిసిసి అధ్యక్షునిగా చల్లా నర్సింహారెడ్డి మరోసారి నియామకం

సరూర్‌నగర్, మే 17 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కీలకమైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షునిగా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జిల్లెలగూడ గ్రామానికి చెందిన చల్లా నర్సింహారెడ్డి రెండవ సారి నియమితులయ్యారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షునిగా ఉన్న ఆయనను పదవిలో కొనసాగిస్తూనే మరోసారి అధ్యక్షునిగా అధిష్టానవర్గం అవకాశం కల్పించింది. ఈ మేరకు ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ చల్లాను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షునిగా నియమిస్తూ ప్రకటన చేశారు. దాదాపు 35 సంవత్సరాలకు పైగా క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న నర్సింహారెడ్డి మొదటి నుండి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని పార్టీలోనే కొనసాగుతుండడం విశేషం. అయితే జిల్లెలగూడ గ్రామ స్థాయి నుండి మండలం, బ్లాక్, జిల్లా స్థాయి వరకు ఆయన పార్టీలో పదవులు చేపట్టారు.

జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తెస్తాం: చల్లా... రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం తేవడమే తన లక్ష్యమని డిసిసి అధ్యక్షునిగా 2వ సారి నియమితులైన చల్లా నర్సింహారెడ్డి స్పష్టం చేశారు. తన నియామకం సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ ప్రతిష్టాత్మకమైన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు ముందు కీలకమైన రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా మరోసారి అవకాశమివ్వడం తన బాధ్యతలను మరింత పెంచిందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా శక్తివంచన లేకుండా పని చేస్తామని స్పష్టం చేశారు. తనను నియమించిన కెసి వేణుగోపాల్‌కు, సహకరించిన రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్క తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

డివిజన్ అభివృద్ధికి కృషి : భాగ్యలక్ష్మి

నాలా బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, మే 17 ప్రభాతవార్త: మూసారాంబాగ్ డివిజన్‌లో మౌలిక సదుపాయాలను కల్పించి డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డివిజన్‌లోని శాలివాహననగర్, పెద్దబజార్‌వద్ద నిర్మిస్తున్న నాలా, బాక్స్ డ్రైన్ పనులను సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనులను వేగవంతంగా చేయాలని, వర్షాకాలంలోపు పనులు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలంలో వరదనీరు బయటకు రాకుండా, నీరు నిలువ ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకుని పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ ప్రదీప్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సత్తిరెడ్డి, సురేందర్, సాయిలు, పున్‌రెడ్డి కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, దినేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కౌన్సిలర్ గీత

హయత్‌నగర్, మే 17 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ చెవుల స్వప్న, కౌన్సిలర్ దేవిడి గీతవేణుగోపాల్‌రెడ్డి అన్నారు. తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం వారు కమిషనర్ సత్యనారాయణరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుడి శరీరంలో కళ్లు అత్యంత సున్నితమైనవని, మంచి ఆహారపు అలవాట్లతో కంటి చూపును మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యులు పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి కళ్ల జోళ్లను ఉచితంగా అందించారు. కార్యక్రమంలో నాయకులు చామ విజయ శేఖర్‌రెడ్డి, చిరంజీవి, సుదర్శన్, గడ్డం కృష్ణ, వినయ్ పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద ధర్నా

మలక్‌పేట, మే 17 ప్రభాతవార్త: నగరంలోని ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద గురువారం ఉదయం 11 గంటలకు ఆల్ ఇండియా, తెలంగాణ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని కోరుతూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు హైకోర్టు అడ్వకేట్ నడికుడ బాలాజీ పేర్కొన్నార. ఈ సందర్భంగా మూసారాంబాగ్‌లో ఆయన మాట్లాడుతూ తరచుగా అడ్వకేట్లపై దాడులు జరుగుతున్నాయని దీంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్‌ను పార్లమెంట్ లేదా రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేసారు. నూతనంగా లాప్రాక్టీస్ చేసేవారికి వారు ప్రొపెషన్‌లో స్థిరపడేవరకు రూ. 20 వేలు స్టైఫండ్ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రిటైర్డ్ ప్రాక్టీషనర్స్‌కు పెన్షన్ ఇవ్వాలని కోరారు. జూనియర్ కోర్టులు, హైకోర్టు, సుప్రీంకోర్టులవద్ద రక్షణ, పరిశుభ్రమైన వాతావరణం, తదితర వాటిని ఏర్పాటు చేయాలని కోరారు. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున అడ్వకేట్లు, లా విద్యార్థులు, సన్నిహితులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవతం చేయాలని కోరారు.

క్రీడలతో మానసికోల్లాసం : బండి సంజయ్

బ్యాటింగ్ చేస్తున్న బండి సంజయ్, కీపింగ్ చేస్తున్న హరిగౌడ్

సైదాబాద్, మే 17 ప్రభాతవార్త: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. ఖేలో భారత్..జీతో భాగ్యనగర్ క్రీడాశిబిరంలో నిర్వహించిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను ఆయన తిలకించారు. మ్యాచ్‌లో లింగాల హరిగౌడ్ యువసేన టీం, ఇసామియా బజార్ టీంలు తలపడగా హరిగౌడ్ టీం 60 పరుగుల తేడాతో విజయం సాధించింది. విజయం సాధించిన టీంను బండి సంజయ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి లింగాల హరిగౌడ్, కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సాయి ఆలయంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ పూజలు



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ లచ్చిరెడ్డి తదితరులు

వనస్థలిపురం, మే 17 ప్రభాతవార్త : బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని విజయపురి కాలనీ ఫేస్1లోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం 21వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, బి.యన్. రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించడంసంతోషంగా ఉందన్నారు. సాయిబాబా ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. అనంతరం ఆలయ అర్చకుల గృహ నిర్మాణంకోసం 25 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, కార్యదర్శి సాయిరాం, ఆలయ చైర్మన్ సోమిశెట్టి మోహన్, ఆలయ ప్రధానకార్యదర్శి పర్వత్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్‌రెడ్డి, కోశాధికారి కనకరాజు, ప్రసాద్ రమణ, శైలేష్, ఆంజనేయరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లెలగూడ పోచమ్మ దేవాలయాన్ని భవ్యమైన ఆలయంగా పునర్నిర్మిస్తాం : మధుసూదన్‌రెడ్డి

సరూర్‌నగర్, మే 17 ప్రభాతవార్త: జిల్లెలగూడ గ్రామంలోని పోచమ్మ దేవాలయాన్ని గ్రామస్తులు, దాతలు, భక్తుల సహకారంతో భవ్యమైన ఆలయంగా పునర్నిరిస్తున్నామని ఆలయ ఛైర్మన్ కొత్త మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పునర్నిర్మాణానికి నోచుకుంటున్న ఆలయ నిర్మాణపు పనుల్లో భాగంగా బుధవారం కమిటీ ఆధ్వర్యంలో కీలకమైన పునాది పిల్లర్ పుటింగ్‌ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జరుగుతున్న పనులను ఆలయ కమిటీకి చెందిన పలువురితో కలిసి ఛైర్మన్ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దాదాపు ఐదు దశాబ్దాల నాటిదైన పోచమ్మ దేవాలయాన్ని ప్రతిష్టాత్మకంగా పునర్నిర్మిస్తున్నామని తెలిపారు. గ్రామస్తులందరూ హర్షించే విధంగా ఆలయాన్ని చక్కగా నిర్మిస్తామని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షుడు జిల్లెల దామోదర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మల్లెల నరేందర్‌రెడ్డి, కోశాధికారి కానాల కేమాద్రి, జాయింట్ సెక్రటరీ సిద్దాల జగదీశ్ కురుమ, సలహాదారులు సప్పిడి యాదిరెడ్డి, బొక్క అంజిరెడ్డి, కొత్త జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న వ్యక్తికి ఎంఎస్ఎస్ఓ ఆర్థిక సహాయం అందజేత..

సంజయ్ రంజన్ కుటుంబ సభ్యులకు సహాయం అందిస్తున్న ఉపేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, మే 17 ప్రభాతవార్త : పేదవారికి ఎంఎస్ఎస్ఓ సంస్థ అండగా ఉంటుందని మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి పేర్కొన్నారు. నేరేడ్‌మెట్ డివిజన్ పరిధిలోని డిఫెన్స్ కాలనీలో నివాసముండే సంజయ్ రంజన్ బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై గత కొంతకాలంగా బెడ్‌పైనే చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు ఉపేందర్‌రెడ్డి ఎంఎస్ఎస్ఓద్వారా వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేదలకు తమ సంస్థ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని పేదలకు తమ సంస్థ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. రానున్న రోజుల్లో పేదల వద్దకు వెళ్ళి వారి సమస్యల పరిష్కరానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ఓ సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దయాగుణం, సేవాభావం, జీవన విధానం కావాలి: శ్రవణ్ కుమార్, మధు

సైదాబాద్, మే 17 ప్రభాతవార్త: ఆర్ట్ ఆఫ్ గివింగ్ డే సందర్భంగా లింగోజిగూడ వార్డు కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ గివింగ్ జంట నగరాల కన్వీనర్ సిద్దుల మధు, ఎల్‌బినగర్ బిఆర్‌టియు ఇంఛార్జి, ఆర్ట్ ఆఫ్ గివింగ్ ఎల్‌బినగర్ కన్వీనర్ ఉప్పల శ్రవణ్ కుమార్‌లు పారిశుధ్య కార్మికులకు మెమెంటోలు అందజేశారు. అనంతరం శీతల పానియం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాల్లో దయాగుణం, సేవాభావం, ధాతృత్వం అనేవి కీలక సూత్రాలుగా ఉన్నాయని అన్నారు. మనకున్నది ఒకరికి ఇవ్వడం అనేది జీవన విధానంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వరప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్, మహేందర్, శంకర్, ముఖేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

లిఫియా సభ్యులకు ఘన సత్కారం

ఎల్.బి.నగర్, మే 17 ప్రభాతవార్త : భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య లియాఫీ 1964 జాతీయ నాయకులకు బుధవారం దిల్‌సుక్‌నగర్ ఎల్ఐసి కార్యాలయంలో ఘనసన్మానం జరిగింది. ఈనెల 5వ తేదీ లియాఫీ జాతీయ కార్యవర్గసమావేశాలు న్యూఢిల్లీలో నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జాతీయాధ్యక్షులుగా శ్యామల చక్రవర్తి, లియాఫీ జాతీయ సెక్రెటరీ జనరల్‌గా సౌత్ ఇండియా హైదరాబాద్ డివిజన్ నుండి ఎస్బి.శ్రీనివాసాచారి, జాతీయ ఉపాధ్యక్షులుగా ఎమ్మెస్ మూర్తి, జాతీయ కోశాధికారిగా బి.శ్రీరామ్‌లను ఎన్నుకున్నారు. హైదరాబాద్ శాఖ నుంచి ఎన్నికైన సందర్భంగా దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్ లియాఫీ కార్యవర్గ అధ్యక్షులు రాంబాబు, సెక్రటరీ రామస్వామి,కోశాధికారి పద్మావతి ఆధ్వర్యంలో జాతీయ నాయకులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రెస్ అండ్ పబ్లిసిటీ చైర్మన్ జన్నేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, స్టాఫ్ యూనియన్ కార్యవర్గం, బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ. బ్రాంచ్ సీనియర్ ఏజెంట్ నాయకులు కే.సుబ్బారావు ,రామ్మోహన్, రాపోలు సుధాకర్, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, కృష్ణారావు, కోటయ్య, సుదర్శన్, శ్యామయ్య, శ్రీనివాస్‌గౌడ్ గజానందు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాసబ్ చెరువును కాపాడండి : న్యాయవాదుల సంఘం

తుర్కయాంజాల్, మే 17 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసబ్ చెరువును ఆల్ ఇండియా న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బార్ కౌన్సిల్ మెంబర్ కొల్లి సత్యనారాయణ బృందం చెరువు కబ్జాకు గురవుతున్న సంగతి తెలుసుకొని బుధవారం చెరువును చెరువు పరిరక్షణ సమితి సబ్యులు, వారి బృందంతో కలిసి సందర్శించి చెరువు పరిసర ప్రాంతాన్ని, కబ్జాకు గురవుతున్న ఏరియాను పరిలించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా రాష్ట్రంలో అనేక చెరువులను పూడికలు తీసిన పునరుద్ధరించిన ప్రభుత్వం అందులో భాగంగానే తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని మాసాబ్ చెరువును కూడా సుందరిరణ పేరుతో ఎంతో అభివృద్ధి చేస్తుంటే ప్రభుత్వానికి తూట్లు పొడిచి అక్రమార్కులు ఇలా యథేచ్ఛగా చెరువును కబ్జా చేసి నీళ్లతో ఉన్న చెరువును వందల కొద్దీ లారీల మట్టితో రాత్రికి రాత్రి పూడుస్తున్న ఇరిగేషన్, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో చెరువు కబ్జాకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. కేవలం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను పక్కదోవ పట్టిస్తూ ఎవరు కూడా అందులో కల్పించుకోవద్దని దాన్ని బూచిగా చూపిస్తూ కబ్జాదారులకు వత్తాసు పలకుతున్నారు. ఇలాంటి అధికారులపై న్యాయ విచారణ చేసి దీనికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని, అలాగే చెరువును రీ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దులను గుర్తించాలని, మాకు సాధ్యమైనంతమేరకు న్యాయపరమైన పోరాటం మా వంతుగా చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో మాసాబ్ చెరువు పరిరక్షణ సమితి సబ్యులు రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, బచ్చిగళ్ల రమేష్, ప్రముఖ న్యాయవాది అరుణ్ కుమార్, రమావత్ కళ్యాణ్‌నాయక్, రావుల వీరేశం, మైలారం బాబు మహేందర్‌రెడ్డి సత్యనారాయణ, బాయ్‌ముత్క శ్రీనివాస్, పార్థసారది, వెంకటేశ్వర్లు, ప్రభాకర్, రూప తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు లబ్ధి

ఎల్ఓసిని అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్.బి.నగర్, మే 17 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎంతో మంది పేదలకు లబ్ది చేకూరుతుందని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌కు చెందిన దేవిడ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరాడు. ఆర్థిక స్తోమతలేని దేవిడ్ కుటుంబ సబ్యులు ఎమ్మెల్యేను ఆశ్రయించగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.1.50లక్షలు మంజూరు చేయించిన ఎల్ఓసిని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవిడ్ భార్య నాగమణికి అందజేశారు.ఈ సందర్భంగా సుదీర్‌రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి దోహదపడుతుందన్నారు. ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిదన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా ఉంటుందన్నారు. ఎల్‌బినగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆనంతుల రాజారెడ్డి, రమేష్ ముదిరాజ్, రాకేశ్‌ఠాగూర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు

ఎల్.బి.నగర్, మే 17 ప్రభాతవార్త : ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అధికఫీజులు వసూలు చేసి బహిరంగ దొపిడీకి పాల్పడుతున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ విద్యా సంస్థల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గవ్వ శ్యామ్ సుందర్‌రెడ్డి ఆరోపించారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రబుత్వ అనుమతి లేకుండా నిర్వహించడమే కాకుండా విద్యార్థుల నుంచి అదిక ఫీజులు వసూలు వసూలు చేస్తున్నారని తెలిపారు. పుస్తకాలు, యునిఫామ్లు తమ వద్దే కోవాలని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున దొచుకుంటున్నారని అన్నారు. ఈ విషయమై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక అధికారులు అనుమతి లేని పాటశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని దీంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అనుమతి లేని పాఠశాలల పై వెంటనే స్థానిక అధికారులు విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో కమీషనర్ దృష్టికి పాఠశాలల వివరాలతో పిర్యాదు చేస్తామని తెలిపారు.

స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు అభినందనీయం

స్పీడ్ బ్రేకర్‌ను పరిశీలిస్తున్న రంగ నరసింహగుప్త

ఎల్.బి.నగర్, మే 17 ప్రభాతవార్త : పాఠశాల నిర్వాహకులు సొంత నిధులతో స్పీడ్‌బ్రేకర్ ఏర్పాటు చేయడం అభినందనీయమని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగా నరసింహగుప్త పేర్కొన్నారు. దిల్‌సుఖ్‌నగర్ బస్‌డిపో ప్రక్కన బొమ్మలగుడి, గౌతమ్ మోడల్ స్కూల్ మూల మలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని జిహెచ్ఎంసి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన పట్టించుకోలేదని కార్పొరేటర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూల వద్ద స్పీడ్ బ్రేకర్ లేనందువల్ల చాలా ప్రమాదాలు జరిగాయన్నారు. అయితే స్థానిక నివాసుల కోరిక మేరకు గౌతమ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, స్థానికులు అందరితో కలిసి బుధవారం స్పీడ్ బ్రేకర్లను కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు ప్రసాద్, శంకర్, కృష్ణప్రసాద్, గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్‌యాదవ్, రాష్ట్ర యువమోర్చా కల్చరల్ కన్వీనర్ నవీన్‌యాదవ్, ఇంచార్జ్ జి.రామ్మోహన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన : సునీల్

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కాకుమాను సునీల్ తదితరులు

తుర్కయాంజాల్, మే 17 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామిరెడ్డి సహాయ సహకారాలతో మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డు వశిష్ట ఎన్‌క్లేవ్-3 కాలనీలో నూతన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు బుధవారం కౌన్సిలర్, టిపిసిసి సబ్యులు కాకుమాను సునీల్ ముఖ్యఅతిథిగా హాజరై శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా సునీల్ వారు మాట్లాడుతూ 18వ వార్డులో మౌలిక వసతుల సిసి రోడ్లు, అండర్ డ్రైనేజ్, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీళ్లు, విద్యుత్ వీధిలైట్లు, కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు బద్రు, దశరథ్, శ్రీకాంత్, శ్రీనివాస్, మల్లేష్, రాము, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చేసిన పనికి పైసలిస్తలేదని కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డి ఇంటిముందు ఆందోళన

చల్లమల్ల కృష్ణారెడ్డి ఇంటి ముందు ఆందోళన బాధితులు

ఎల్.బి.నగర్, మే 17 ప్రభాతవార్త : మునుగోడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన ఇంట్లో జరిగిన వివాహానికి చేసిన పనికి పైసలు ఇయ్యలేదంటూ కార్మికులు ఆయన ఇంటి ముందు ఆందోళనకు దిగారు. ఆయనే ఆర్కేపురం డివిజన్లోని గ్రీన్‌హిల్స్ కాలనీలో నివాసం ఉండే మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చల్లమల్ల కృష్ణారెడ్డి. వివరాల్లోకి వెళ్తే ఈనెల 6వ తేదీన కృష్ణారెడ్డి కుమారుడి వివాహం జరిగింది. కుమారుడి వివాహం కోసం పెద్ద ఎత్తున డెకరేషన్ చేశారు. డెకరేషన్ చేసిన కూలీలకు కృష్ణారెడ్డి దాదాపు ఏడు లక్షలు రూపాయలు ఇవ్వాల్సి ఉందని కూలీలు పలువురు కూలీలు గ్రీన్‌హిల్స్ కాలనీలోని ఆయన నివాసం ముందు బుధవారం నిరసనకు దిగారు. చేసిన పనికి డబ్బు ఇవ్వకపోగా అడిగితే బెదిరిస్తున్నాడంటూ వారు ఆరోపించారు. ఇదే విషయమై కృష్ణారెడ్డిని కలిసి పైసలు అడగగా, పైసలు ఇవ్వకపోగా ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ భయపెడుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి కుటుంబ సబ్యులకు, కూలీల మధ్య వాగ్వివాదం కూడా చోటుచేసుకుంది. సమాచారం తెలిసిన చైతన్యపురి పోలీసులు అక్కడికి చేరుకొని బాధితులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తమకు డబ్బులు ఇప్పిస్తేనే ఇక్కడినుంచి కదులుతామంటూ కార్మికులు భీష్మించి కూర్చున్నారు. చివరకు ఇరువర్గాలతో పోలీసులు చర్చించి ఆందోళన విరమింపచేసి అక్కడనుంచి వారిని పంపించారు. కాంగ్రెస్ నాయకుడిగా కాలనీ